క్లుప్తంగా

సాగునీటి సంఘాల చైర్మన్‌గా శ్రీనివాస్



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు

సీతానగరం: మండలంలోని నాలుగు సాగునీటి సంఘాల చైర్మన్‌గా వేగి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ సరళా వందన, అసిస్టెంట్ ఎన్నికల అధికారి, జలవనరుల శాఖ ఈఈ ఆర్.కాశీవిశ్వేశ్వర రావు ప్రకటించారు. సీతానగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఈ కార్యక్రమం జరిగింది. రఘుదేవపురానికి చెందిన వేగి శ్రీనివాస్ చైర్మన్‌గా, చినకొండేపూడికి చెందిన మందపాటి జగపతి రామకృష్ణరాజు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఐఎస్‌టీఎస్ వుమెన్స్ కాలేజీకి ఎక్స్‌లెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న కాలేజీ యాజమాన్యం

రాజానగరం: జాతీయ రహదారిని ఆనుకుని తూర్పుగానుగూడెంలో ఉన్న ఐఎస్‌టీఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు ఎక్స్‌లెన్స్ ఇన్ ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ వుమెన్ అవార్డు వరించింది. హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో ఆసియా టుడే మీడియా నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డుల కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ కె.ఉపేంద్రరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అనూష రెడ్డిలకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీలు ఈటెల రాజేంద్ర, రఘునందన్ అందజేశారు. కళాశాల నిర్వహణ – ప్రగతి, విద్యార్థులు అందుకుంటున్న ఫలితాలు, ప్లేస్‌మెంట్లను గుర్తించి ఈ అవార్డును ఇచ్చారని అవార్డు గ్రహీతలు తెలిపారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



మణికంఠకు ట్రై సైకిల్ అందజేస్తున్న నాయకులు

రాజానగరం: అఖిల భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కలవచర్లలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదం పకీర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్ మాట్లాడారు. ఎవరికి ఏవిధమైన సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దివ్యాంగుడు ముళ్లపూడి మణికంఠకు వేదిక ద్వారా ట్రై సైకిల్ అందించారు. కార్యక్రమంలో ఆదం త్రిమూర్తులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గైట్ కళాశాల జట్టుకు ట్రోఫీ

రాజానగరం: జేఎన్‌టీయూకే ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో స్థానిక గైట్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు ట్రోఫీ అందుకుందని డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పాలకొల్లులోని స్వర్ణాంధ్ర కళాశాలలో ఈ పోటీలు జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ జట్టును డైరెక్టర్‌తో పాటు జీజీయూ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంఎంఎస్ శర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జయానంద్ కుమార్ తదతరులు అభినందించారు.

సారా బట్టీలపై దాడులు



స్వాధీనం చేసుకున్న సారాతో అధికారులు

మధురపూడి: కోరుకొండ మండలంలోని గాదరాడ, కణుపూరు గ్రామాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సారా బట్టీల వద్ద 2,400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే గోకవరం మండలంలో పలు గ్రామాల్లో దాడులు చేసి 90 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 7 వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. దాడుల్లో రాజమహేంద్రవరం సీఐ నూకరాజు, ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

కాలువలో వ్యక్తి మృతదేహం

సీతానగరం: వంగలపూడిలోని సాయిబాబా గుడి వీధి దగ్గరలో గల తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ పంట కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిందని ఎస్సై డి.రామ్ కుమార్ శనివారం తెలిపారు. మృతదేహం బాగా కుళ్లిపోవడంతో గుర్తించడానికి వీలు లేకుండా ఉందన్నారు. అతడి వయసు 50 నుంచి 55 ఏళ్ల మధ్యలో ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఒంటిపై నీలం చార్ల చొక్కా, నిక్కరు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచామన్నారు. అతడి ఆచూకీ తెలిసిన వారు సీతానగరం పోలీస్ స్టేషన్ 91548 75175, ఎస్సై 94409 04832 నంబర్లకు తెలియజేయాలని కోరారు.



చినకొండేపూడిలో కేక్ కట్ చేస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి



కొత్తతుంగపాడులో వేడుకలు



శ్రీరంగపట్నం కంటి శిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోటికేశవరంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సీతానగరంలో వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వాడవాడలా వేడుకలు

- ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- ఉప్పొంగిన జనాభిమానం
- గ్రామాల్లో సంబరాలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



రాధేయపాలెంలో కేక్ కట్ చేస్తున్న జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్



అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

రాజానగరం: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పర్యవేక్షణలో జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించి, నియోజకవర్గ వర్గాన్ని క్యాన్సర్ రహితంగా చేయాలనే సంకల్పంలో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరేళ్లుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మండలంలోని రాధేయపాలెంలో జీఎస్ఎల్ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు.

● మండలంలోని కొత్త తుంగపాడు, రాధేయపాలెం గ్రామాల్లో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. రాధేయపాలెంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, సర్పంచ్‌లు నురుకుర్తి దుర్గ, కుందేటి ప్రసాద్, నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, అడబాల చినబాబు, ఉండమట్ల రాజబాబు, వేమగిరి కృష్ణ, నురుకుర్తి శ్రీను, కొల్లి వీర్రాజు, దుర్గారావు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

మధురపూడి: పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. జగన్ పుట్టిన రోజు వేడుకలను కోరుకొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీరంగపట్నంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని రాజా సందర్శించారు. జక్కంపూడి రామ్మోహనరావు చారిటబుల్ ట్రస్టు, జీఎస్ఎల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 71 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో తొమ్మిది మందిని శస్త్ర చికిత్స కోసం రాజానగరం జీఎస్ఎల్ హాస్పిటల్‌కు రావాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాస్ శిబిరంలో రోగులకు మందులు అందజేశారు. కోరుకొండ జెడ్పీటీసీ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు నక్కా రాంబాబు, కంటే వినయ్‌తేజ, దుర్గారావు, సూరిశెట్టి కుటుంబరావు, తనకాల ప్రసాద్, కొడెల్ల నానాజీ, ఎంపీటీసీ సభ్యుడు తనకాల నూకరాజు పాల్గొన్నారు.

కోటి కేశవరంలో..

కోటి కేశవరం రచ్చబండ వద్ద సర్పంచ్ ముడే సింధూదివ్య ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇసుకపల్లి బుజ్జి, గుడాల పెద్ద చిన్నయ్య పాల్గొన్నారు. బూరుగుపూడిలో వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కంటే వినయ్‌తేజ నివాసంలో భారీ కేక్ కట్ చేశారు.

మాట తప్పని యోధుడు జగన్

సీతానగరం: ఇచ్చిన మాట తప్పని యోధుడు జగన్ అని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. చినకొండేపూడిలో జరిగిన జగన్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం కమ్యూనిటీ హాలులో నిర్వహించిన దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 248 మందికి వైద్య సేవలు అందించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వేడుకలకు విజయలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, సర్పంచ్ చెరుకూరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ముదునూరి సురేష్ రాజు, ముదునూరి రామకృష్ణంరాజు, పోలినాటి ఈశ్వరుడు, బొచ్చు మురార్జీ, చిడిపి బంగారయ్య, యర్రంశెట్టి బాబులు, సూరపరెడ్డి రామకృష్ణ, పోలినాటి రామచంద్రరావు, చల్లమళ్ల సుజీరాజు పాల్గొన్నారు.

● సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ కోండ్రపు ముత్యాలు, ఆర్బీకే మాజీచైర్మన్ వలవల వెంకట్రాజు (తోటలో రాజు), ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, మట్ట వసంతరావు, సలాది వాసు, పెదపాటి ప్రసాద్, వలవల సత్తిబాబు, వలవల కొండబాబు, మట్ట కాపు, అధికారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం, చినకొండేపూడి, రఘుదేవపురం, ముగ్గళ్ల, కూనవరం, ఇనుగంటివారిపేట, మునికూడలి, బొబ్బిల్లంక, ములకల్లంక, మిర్తిపాడు, ఉండేశ్వరపురాల్లో వేడుకలు జరిపారు.

వైఎస్సార్ సీపీకి ఇక మంచి రోజులే

రంగంపేట: భవిష్యత్‌లో వైఎస్సార్ సీపీకి మంచి రోజులు రానున్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు ఆధ్వర్యంలో రంగంపేట గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను సూర్యనారాయణరెడ్డి కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందించారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి అందరం కలసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. సింగంపల్లి గ్రామంలో మండల పార్టీ కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న పుట్టిరోజు వేడుకలు నిర్వహించారు. వడిశలేరు గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేలు, సొసైటీ చైర్మన్ పోతుల బులి వీర్రాజుల ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. నల్లమిల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ మట్టా శ్రీను, సర్పంచ్ నల్లా పద్మా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి పాలాటి నాగేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు, నలమాటి భీముడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

పెదపూడి: పేద ప్రజల పక్షపాతి, సంక్షేమ పథకాల సారథి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. అనపర్తి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల మద్దతుతో వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌ను సీఎంను చేయడానికి నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన సాగించారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచి వారా కుమారి, మండల కన్వీనర్ సత్తిరామకృష్ణారెడ్డి, నల్లమిల్లి బాలమురళీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరకుదురు గ్రామంలో మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు గుత్తుల రమణ అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. పేదలకు వస్త్రాలు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. జగన్ పుట్టినరోజు మనందరికి పండుగ రోజని అభివర్ణించారు. దేశం గర్వించే స్థాయిలో పరిపాలన చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సర్పంచి వుండ్రు చంద్రకళ, వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్నబాబు, గ్రామ కన్వీనర్ పెమ్మనబోయిడి గోవిందరాజు, జిల్లా కమిటీ కార్యదర్శి వాసంశెట్టి మాధవ, కాండ్రేగుల ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకటరమణ, మాజీ సర్పంచి మేకా రామకృష్ణ, ముప్పిడి సత్యనారాయణ, విప్పర్తి సుధాకర్, లిక్కర్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమించి పేదల గుండెల్లో కొలువైన గొప్పనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి సబ్బెళ్ల కృష్ణారెడ్డి కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అనపర్తి మండలం రామవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు మనందరికీ పండుగ దినమని అభివర్ణించారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గుడిమెట్ల వెంకటరెడ్డి, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బిక్కవోలు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పెన్నిధిగా, సంక్షేమ ప్రదాతగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం జగన్ పుట్టిన రోజు వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్కవోలు వైఎస్సార్ జంక్షన్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. బిక్కవోలు పీహెచ్‌సీ వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ బుద్దాల కన్నారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, కొంకుదురు ఎంపీటీసీ కొంకుదురు పీవీ, రంగాపురం సర్పంచి గండికోట వీరభద్రరావు, పందలపాక సొసైటీ మాజీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధికార ప్రతినిధి గండివాసు తదితరులు పాల్గొన్నారు.

కొంకుదురు పాఠశాలలో సర్పంచి సత్తి వీరమణి, మాజీ సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా, ఎంపీటీసీ కొంకుదురు పీవీలు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.



రంగంపేటలో జగన్ పుట్టిరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి



వడిశలేరులో పుట్టిన రోజు కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



అనపర్తి మండలం రామవరంలో జగన్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటుతున్న సబ్బెళ్ల కృష్ణారెడ్డి

అభ్యసనా సామర్థ్యాల మెరుగుకు ప్రణాళికలు



ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ కో ఆర్డినేటర్ సుభాషిణి

రాజానగరం: అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరచుకునేలా పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులతో కలసి ప్రణాళికలు రూపొందించుకుంటూ, వాటి అమలుకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ కో ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మల్లంపూడి సాయిమాధవి ఇంజినీరింగ్ కళాశాల భవనంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలకు పాఠశాల నాయకత్వ అభివృద్ధిపై ఆరు రోజులుగా జరుగుతున్న 5వ బ్యాచ్ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిక్షణ ద్వారా నేర్చుకున్న వివిధ అంశాలను పాఠశాలలో ఆచరణలో పెడితే నూరుశాతం ఫలితాలను సాధించవచ్చన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి గౌరీశంకరరావు, ఏఎంఓ రామారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతితో కలిసి జీవిస్తే సంపూర్ణ ఆరోగ్యం



సదస్సులో మాట్లాడుతున్న చైతన్యరాజు

రాజానగరం: ప్రకృతితో కలిసి జీవిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని డాక్టర్ వైఎస్సార్ వ్యవసాయ యూనివర్సిటీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పీసీ వెంకయ్య అన్నారు. స్థానిక గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న వ్యవసాయ ఆవిష్కరణ సదస్సు శనివారం ముగిసింది. ముగింపు సభలో డాక్టర్ వెంకయ్య మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పంటలను పండించడం ద్వారా ప్రతి రైతు ఆరోగ్య ప్రదాత అవుతారన్నారు. యూనివర్సిటీ చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్య రాజు) మాట్లాడుతూ ఇక్కడ వ్యవసాయ కోర్సు చేస్తున్న విద్యార్థులందరూ రాబోయే కాలంలో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. కార్యక్రమంలో కేకే హెర్బల్ సంస్థల మేనేజర్ కేర్ కదం, బెంగళూరులోని నెకోసిన్ కంట్రోల్స్ సీజీఓ చంద్రశేఖర్ హీరామత్, జీజీయూ వీసీ డాక్టర్ యు.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని అరికట్టేందుకు చెక్‌పోస్టులు



కోరుకొండలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిశోర్

మధురపూడి: గంజాయి రవాణాను అరికట్టేందుకు కోరుకొండ మండలం గాదాల – కొంతమూరు మధ్య, గోకవరం మండలంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నట్టు ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. ఆయన శనివారం కోరుకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఆ గ్రామంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఐ సత్య కిషోర్, ఎస్సై శ్యామ్‌సుందర్‌ను ఆదేశించారు. ప్రజలతో పోలీసుల మైత్రి కార్యక్రమంలో భాగంగా మూడు పంచాయతీలకు ఒక్కటి చొప్పున సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నార్త్‌జోన్ ఇన్‌చార్జి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ మరవొద్దు



అనపర్తిలో వాహనదారుడితో హెల్మెట్ ధరింపజేస్తున్న ఎస్సై నాయక్

పెదపూడి: ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వారి ప్రాణాలు కాపాడుకోవాలని అనపర్తి ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. అనపర్తిలో శనివారం రాత్రి ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. దేవిచౌక్ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ వరకు పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రహదారి నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే చోదకులకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఐదు అర్జీలు

సీతానగరం: సీతానగరంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఐదు అర్జీలు అందాయి. తహసీల్దార్ ఎ.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పది మోటారు సైకిళ్ల రికవరీ

సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చోరీలకు గురైన మోటారు సైకిళ్లను రికవరీ చేసి, నిందితుడు బండారి రాము (రాబాబు)ను అరెస్ట్ చేసినట్టు సీఐ సత్య కిషోర్ శనివారం తెలిపారు. సీతానగరం పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ ఇన్‌చార్జ్ డీఎస్పీ, కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో దొంగతనాలు జరుగకుండా నియంత్రించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్, సిబ్బంది మిర్తిపాడు, ఉండేశ్వరపురం మధ్య నిందితుడు రామును అరెస్టు చేసినట్టు తెలిపారు. నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన రాము ప్రస్తుతం ఉండేశ్వరపురంలో నివసిస్తున్నాడని. జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బు సంపాదనకు వాహనాల చోరీలను ఎంచుకున్నాడని ఆయన తెలిపారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 14 కేసులలో శిక్ష అనుభవించాడని ఆయన తెలిపారు. మిర్తిపాడు, బొబ్బిల్లంక, ఉండేశ్వరపురం, తొర్రేడు గ్రామాల్లో దొంగిలించిన పది మోటారు సైకిళ్లను అతడి నుంచి సీజ్ చేశామన్నారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు

కేంద్ర మంత్రి అమిత్‌షా గడ్డిబొమ్మ దహనం



రాజానగరంలో అమిత్ షా గడ్డిబొమ్మను దహనం చేస్తున్న ఆందోళనకారులు

రాజానగరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దళిత బహుజన సంఘాల ప్రతినిధులు శనివారం రాజానగరంలో ఆందోళన చేశారు. ఈ మేరకు స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో అమిత్ షా గడ్డిబొమ్మను దహనం చేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని, మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జనిపెల్ల సత్తిబాబు, రాజ్యాంగ హక్కుల కో కన్వీనర్ మేకల లక్ష్మీపతిరావు, రైతు కూలీ సంఘం ప్రతినిధులు గుబ్బల ఆదినారాయణ, ప్రత్తి నాగేశ్వరరావు, మేకల చిన్న, కొండ పకీరు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



పందలపాకలో గణిత చాటువులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

బిక్కవోలు: మండలంలోని పందలపాకలో పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రానికి సంబంధించి విశేష కృషి చేసిన శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు అయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఎం చిర్ల శ్రీనివాస రెడ్డి కోరారు. అనంతరం ఆయన రూపొందించిన వివిధ గణిత చాటువులను ప్రదర్శించారు.

సీతానగరం: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని చినకొండేపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం సామవేదపు ఉషా రాణి ఆధ్వర్యంలో శనివారం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంపై క్విజ్, టీఎల్‌ఎం తయారీ, వ్యాసరచన, డిబెట్, రంగవల్లులు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. సీతానగరం ప్రభుత్వ హైస్కూల్లో ఇన్‌చార్జి హెచ్‌ఎం కన్నూరి సతీష్‌బాబు ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు, అసోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పెదపూడి: విద్యార్థులకు అందజేసిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. సంపర జెడ్పీ ఉన్నత పాఠశాలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.త్రిమూర్తులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.